

ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

దేశవ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుపి వాచ్.సి వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గురువారం, వైఎస్ఆర్ నగర్ యు.పి.హెచ్.సి కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు పల్స్ పోలియోపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ డిసెంబర్ 21న అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే, డిసెంబర్ 22, 23 తేదీల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి, చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి వాక్సిన్ అందిస్తారని వివరించారు.

మాట్లాడుతున్న అధికారులు

'కిసాన్' సెజ్‌ను ముందుకు తీసుకెళ్లండి..!

రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలతో ముందుకు సాగక ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్ పనులు వేగవంతం కానున్నాయి.. విశాఖపట్నంలో జరుగుతోన్న పారిశ్రామిక సమ్మిట్‌లో శనివారం ఇఫ్కో చైర్మన్, ఎంపితోపాటు ముఖ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.. కిసాన్ సెజ్ ముందుకు వెళ్లకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది..ప్రభుత్వం నుంచి ఏం కావాలనే విషయాలను అడిగి తెలుసుకున్నట్లు సమచారం..ప్రభుత్వం ఆంక్షలు తొలగించి, సహకారం అందిస్తే సుమారు రూ.25 వేల నుంచి రూ.30 వేల కోట్లు పెట్టుబడులు. సుమారు 25 వేల మంది యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని ఇఫ్కో యాజమాన్యం సిఎంకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. అందుకు సిఎం అంగీకారం తెలిపి, ప్రభుత్వం నుంచి అన్నిసదుపాఅలు కల్పిస్తామని , వేగంగా కిసాన్ సెజ్‌ను అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిసింది.. ఇందుకోసం కిసాన్ సెజ్ అధికారులు, ఉన్నతాధికారులతో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. 40 సంవత్సరాలుగా ఖాళీగాఉన్న ఇక్కడ పరిశ్రమలు వస్తే జిల్లాలోని యువతకు, ఉద్యోగ, ఉపాధి దొరుకుతోంది.ప్రస్తుతం అనుకూలంగా ఉన్న ప్రదేశం కూడా ఇదే కావడం విశేషం..

- ◆ప్రభుత్వ సహకారం ఉంటుంది
- ◆ఇఫ్కో చైర్మన్, ఎండితో సిఎం చంద్రబాబు భేటి
- ◆రూ.30 వేల కోట్ల పెట్టుబడులు..25 వేల ఉద్యోగాలు
- ◆ఆంక్షల నుంచి విముక్తి కావాలన్న అధికారులు
- ◆కిసాన్‌సెజ్‌లో పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇఫ్కో ఎరువుల పరిశ్రమ కోసం కొడవలూరు మండలం, రేగడ చెలిక వద్ద 30 సంవత్సరాల క్రితం సుమారు 2776 రైతులు నుంచి తీసుకున్నారు. అప్పుడు ఎరువుల పరిశ్రమ రాలేదు. 2007లో ఈ భూములను కిసాన్‌సెజ్‌కు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కేటాయించారు. వ్యావసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అప్పటి నుంచి ఆశించిన స్థాయిలో పరిశ్రమలు రాలేదు.. ప్రస్తుతం 150 ఎకరాల్లో గమేశా, మరో 150 ఎకరాలు కోకో కోలా కంపెనీలు తీసుకున్నారు. గమేశా తాత్కాలికంగా నిలిచిపోగా, కోకోకోలా ప్రాసెస్‌లో ఉంది. ఇప్పటికే కనిగిరి నుంచి సెజ్ వరకు 14 కిలో మీటర్ల పైప్‌లైన్ వేశారు. ఇఫ్కో ఇక్కడ మౌలిక వసతుల కోసం రూ. 870 కోట్లు కేటాయించినట్లు తెలిసింది. తైవాన్, సింగపూర్, నుంచి ఫుడ్ ప్రాసెస్ కంపెనీలు, యుకె నుంచి మరో కంపెనీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇక్కడ దగ్గర్లో దగదర్తి విమానాశ్రయం, రైల్వే స్టేషన్, జాతీయ రహదారి అందుబాటులో ఉండడంతో కిసాన్ సెజ్‌కు కలిసొచ్చే అంశాలుగా చెప్పొచ్చు. అనేక పరిశ్రమలు రాడానికి సిద్ధంగా ఉన్న ఇక్కడ ఉన్న కొన్ని సమస్యలతో వెనక్కి వెళుతున్నాయని తెలుస్తోంది..

మీకు ఏం కావాలో చెప్పండి:చంద్రబాబు

1997లో ఇఫ్కో కిసాన్ సెజ్ కోసం భూములు తీసుకున్నారని, ఇప్పటి వరకు పరిశ్రమలు పెద్దగా రాలేదు.. కారణాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీసినట్లు తెలిసింది. విశాఖపట్నంలో జరిగిన సమ్మెట్‌లో శనివారం ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘానీ, ఎండి కిరీట్ జె పటేల్, జాయింట్ ఎండి రాకేష్ కపూర్, కిసాన్‌సెజ్ సిఇఒ సుధాకర్‌తో సిఎం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఇప్పటికే రూ.300 కోట్లు ఖర్చు చేశామని, లీగల్ సమస్యలతోపాటు, ప్రభుత్వం నుంచి కొన్ని ఆంక్షల కారణంగా పరిశ్రమల ఏర్పాటు ఆలస్యం అవుతుందని చెప్పినట్లు తెలిసింది. కిసాన్ సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటు ఆలస్యం అవుతోందని 2017-24 వరకు పబ్లిక్ ఇంట్రస్ట్ లిటికేషన్ కేసుండగా, ఇందులో జడ్జిమెంట్ వచ్చిందని, . 16 నెలల క్రితం భూములను 22 ఎ కింద చేర్చారని, . మాస్టర్ ప్లాన్ మార్పు చేయాలని రూ.23 కోట్లు చెల్లించాలనే డిమాండ్ ఉంది. . లేఅవుట్, మార్ట్‌గేజ్, వంటి సమస్యలతో భూములు కేటాయింపులు చేయలేకపో తున్నామని, సిఎం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిసింది. ఈ కారణంగా అనేక పెద్ద పరిశ్రమలు వెనక్కి వెళ్లినట్లు తెలిపారు. . ఇండాస్ కాఫీ కంపెనీ సింగపూర్ వెళ్లిందని, సిఆర్‌డబ్లుసి , మనీ నవరత్న - ఇఫ్కో జాయి ంట్ వెంచర్, ఇఫ్కో, స్పెయిన్ కంపెనీ జాయి ంట్ వెం చర్‌ను జలం దర్‌కు ఇఫ్కో నానో ఎరు వుల పరిశ్రమ బెంగు ళూరుకు . సౌత్ కొరియా బ్యాటరీ వాహనాల తయారీ కేంద్రం యుకెలో ఏర్పాటు చేసుకున్నారని, . ప్రభుత్వ సహకారం పెద్దగా లేకపోవడంతో వచ్చే పరిశ్రమలు వెళ్లిపోతున్నాయనే విషయాన్ని ఇఫ్కో సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఇఫ్కో ప్రభుత్వ సమన్వయంతో ముందుకెళ్తాం..

నెల్లూరు జిల్లాలో ఇఫ్కో కిసాన్ సెజ్ ఎంతో కీలకమైనది. పరిశ్రమ ఏర్పాట్లు ఉన్న అన్నిసమస్యలను పరిష్కారి స్తామని, అందుకు ఏర్పాట్లు చేయాలని పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించినట్లు సమాచారం. ఎపిఐఐసితో కలిసి పనిచేయాలని సిఎం కోరినట్లు తెలిసింది. ప్రభుత్వం, కిసాన్ సెజ్ కలిసి పనిచేయాలని, అప్పుడే ఆ ప్రాంత యువతకు ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందని చెప్పినట్లు సమాచారం. ప్రభుత్వ సహకారం వస్తే సుమారు రూ.30 వేల కోట్లు పెట్టుబడులు, 25 వేల మందికి ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందని ఇఫ్కో యాజమాన్యం సిఎంకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇదే జరిగితే కిసాన్ సెజ్‌లో త్వరలో పరిశ్రమలు ఏర్పాటు ఊపందుకుంటుంది.

ఎస్‌ఎఫ్‌ఐ జాతా ప్రారంభం

-గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ :విటపు

- తిరుపతికి పెంచలయ్య స్మారక జ్యోతి

ప్రజాశక్తి-నెల్లూరు :గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలించేందుకు ఎస్ఎఫ్ఐ ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని భవిష్యత్తులో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎంఎల్‌సి విటపు బాల సుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. తిరుపతిలో నిర్వహించనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర 25వ మహాసభలకు గంజాయి మాఫియా చేతిలో అమరుడైన కె.పెంచలయ్య స్మారక జ్యోతి, ప్రచార రథంకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. నెల్లూరు నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు యువత విద్యార్థి దశ నుంచి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తుకు బానిసలు కావడం వల్ల విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నారన్నారు. అనునిత్యం విద్యాసమస్యలపై పోరాటం చేసే ఎస్ఎఫ్ఐ భవిష్యత్తులో మరో అడుగు ముందుకు వేసి గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల మాఫి యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నగరంలో ఇటీవల గంజాయి మాఫియాల చేతిలో దారుణంగా హత్యగావించబడ్డ ప్రజానాట్య మండలి కళాకారుడు పెంచలయ్య స్మారక జ్యోతిని తిరుపతిలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు తీసుకెళ్లి రాబోవు రోజుల్లో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించేందుకు అవసరమైన ఒక ప్రణాళికను రూపొందించే విధంగా తీర్మానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థి లోకం గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి వాటికి వ్యతిరేకంగా పోరాడేటటువంటి తత్వాన్ని కలిగించేలా ఎస్ఎఫ్ఐ చైతన్య పరచాలని పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీసుకున్న డ్రగ్స్, గంజాయి అంతం ఎస్ఎఫ్ఐ పంతం అనే నినాదంతో రాబోయే రోజుల్లో ప్రత్యేక ప్రణాళికతో జిల్లా విద్యార్థిలోకాన్ని చైతన్యపరి చేందుకు ఉద్యమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.త్రివిక్రమ్, వెన్ను నరేంద్ర, జిల్లా నాయకులు సుమంత్, అర్థం, పవన్, అస్మత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీ.పీ నరసింహ, ఎం.వి రమణ, డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి జి.చైతన్య, రూరల్ నాయకులు రాజా, తదితరులు పాల్గొన్నారు. ఇక్కడ బయల్దేరి జాతా నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించింది. భారీ స్కూటర్ ర్యాలీకి తిరుపతికి చేరుకుంది.

జాతాను ప్రారంభిస్తున్న దృశ్యం

నైతిక విలువలు పెంపొందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక కస్తురిభా కళా క్షేత్రములో పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యంలో 'విలువల విద్యా సదస్సు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ సలహాదారుడు చాగంటి కోటేశ్వరరావు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ చాగంటి కోటేశ్వర రావు ప్రవచానాలు విద్యార్థులలో నైతికత, క్రమశిక్షణ అలవడేందుకు దోహదవడతాన్నారు. యస్.సి. ఈ.ఆర్.టి , డైరెక్టర్ కష్ణా రెడ్డి మాట్లాడారు. చివరన చాగంటి కోటేశ్వర రావును సత్కరించారు. విద్యా శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలాకులు లింగేశ్వర రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యాశాఖలో గడిచిన 30 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారందరూ టెట్ పరీక్షలు రాయాలని ప్రభుత్వం షరతు విధించడం సరికాదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరావు అన్నారు. గురువారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. 2010 నుండి అమలైన విద్య హక్కు చట్టం ప్రకారం ఆ తర్వాత నియమితులయ్యే ఉపాధ్యాయులకు టెట్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులందరూ టెట్ రాయాలనడం చెప్పడం ప్రభుత్వం ఉపాధ్యాయ వ్యవస్థను అగౌరవ పరిచే విధంగా ఉందన్నారు. సీనియర్ ఉపాధ్యా యులకు మినహాయింపు ఇవ్వాల న్నారు. ఆ మేరకు స్పందిం చాలన్నారు. జిల్లా అధ్యక్షులు వివి శేషులు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి చలపతి శర్మ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, జిల్లా కార్యదర్శులు ఎన్. సురేంద్రబాబు ఎస్ కే ఖాజావలి, ఈ. బాలరాగయ్య, ఆర్. శైలజ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. మధుసూదన్ రావు, ఆర్ శీనయ్య, ఎస్‌కె .ఖాదర్ ఉన్నిసా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

కోటి సంతకాల సేకరణ విజయవంతం : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా సేకరించిన ప్రజాభిప్రాయ పత్రాలను సమన్వయకర్త శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయానికి తరలించారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా గత రెండు నెలలగా జరిపిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం విజయవం తమైందన్నారు. మాజీ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అంకితభావంతో 17 మెడికల్ కాలేజీ లను నిర్మించతలపెడితే చంద్రబాబు నాయుడు పేద ప్రజల వైద్య విద్యను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టపెడుతున్నారని విమర్శించారు. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండలం అధ్యక్షులు ఈదర రమేష్, వలేటివారిపాలెం మండలం అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండలం అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్లు, ఉలవపాడు మండలం అధ్యక్షులు నన్నం పోతురాజు, రాష్ట్ర బూతు కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, వివిధ విభాగాల నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

భూములను క్రమబద్ధీకరించుకోండి

ప్రజాశక్తి -సైదాపురం :రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు15/6/2024 జూన్ కి ముందు కొనుగోలు చేసిన భూములను రైతులు క్రమబద్ధీకరించుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని సైదాపురం తహసీల్దార్ సుభద్ర కోరారు. ఆమె గురువారం ఇక్కడ మాట్లాడారు. సైదాపురం మండలంలో సుమారు 50 శాతం మేర సాదా బైనా మా కొనుగోళ్లు జరిగి ఉన్నాయని, ప్రభుత్వం ప్రస్తుతం 31 /12/2027 వ తేదీ వరకు పొడిగించిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో
రాళ్లపల్లి కమలా సాహితీ ప్రతిభ

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక ఎసి సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో ఈ నెల 10,11 తేదీల్లో రెండ్రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీల్లో రాళ్లపల్లి కమలా సాహితీ 62 ఏళ్ల వయస్సులో సైతం అత్యంత ప్రతిభను కనబరిచి షాట్‌పుట్, డిస్కత్రో విభాగాల్లో రెండు బంగారు పథకాలు, ఒక సిల్వర్ పథకాన్ని సాధించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఖ్యాతిని చాటారు. 1992 నుంచి ఆర్‌టిసిలో పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఆమె ఎంతో బాధ్యతా యుతంగా విధులు నిర్వహించేవారు. గతంలో జావాలిన్, డిస్కత్రో, షార్ట్‌పుట్ ఈ వెంట్‌లలో అనేక పర్యాయాలు పాల్గొని రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పథకాలను కైవసం చేసుకున్నారు. ఎపి స్టేట్ ఇన్‌ఛార్జి సెక్రటరీ నరేంద్రరెడ్డి, నెల్లూరు జిల్లా జనరల్ సెక్రటరీ విజయలక్ష్మి, జిల్లా ప్రెసిడెంట్ ఎ.భానుమతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జునరావు ఉన్నారు.



గోల్డ్‌మెడల్ అందజేస్తున్న నరేంద్రరెడ్డి, విజయలక్ష్మీ

పారిశుద్ధ్య సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు :స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆదేశల మేరకు గురువారం కందుకూరు పురపాలక సంఘం ట్రైనింగ్ హాల్‌లో కందుకూరు మున్సిపాలిటీ పరిధి లోని శానిటరీ. వెల్ఫేర్. అమినిటీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలకు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమము జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే నిర్వహించారు. ఖ్య అతిథిగా హాజరైన మున్సిపాలిటీ కమిషనర్ అనూష మాట్లాడారు.ఘన వ్యర్థాల నిర్వహణ కీలకమన్నారు.ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ గా తిరుపతి రావు, రమాదేవి, జయ మదురిమా ఇందులో పాల్గొని శిక్షణ ఇవ్వటం జరిగింది. పురపాలక ప్రజలలో మార్పు రావాలంటే ముందు గా మన ప్రవర్తనలో మార్పు రావాలని కమిషనర్ అనూష తెలిపారు.పురపాలక సంఘ శానిటరీ .అమినిటీ, వెల్ఫేర్ సెక్రెటరీలు, సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి 'నారాయణ' కు భారీ షాక్..!

అధికార తెలుగు దేశం పార్టీకి, మున్సిపల్ మంత్రి పి. నారాయణకు వైసిపి భారీ షాక్ ఇచ్చింది... మేయర్ స్రవంతికి వైసిపి మద్దతు లభించింది.. గురువారం నగరంలోని ఐదుగురు టిడిపి కార్పొరేటర్లు ఆపార్టీకి రాజీనామా చేసి, వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.. తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.. ఈ పరిణామాలతో ఒక్కసారిగా టిడిపి నేతలు షాక్‌కు గురయ్యారు.ఈనెల 18న మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. నిన్నటి వరకు ఒంటరిగా ఉన్న మేయర్‌కు వైసిపి నాయకులు మద్దతు లభించింది. మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్‌యాదవ్ ఇందులో కీలకంగా వ్యవహరించారు.. నెల్లూరు నగరం నుంచి నలుగురు, నెల్లూరు రూరల్ నుంచి ఒకరు పార్టీ మారారు. మరో ఐదుగురు టచ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో టిడిపి తమ కార్పొరేటర్లను గోవా క్యాంపునకు తీసుకెళుతున్నట్లు సమాచారం. మంత్రి పి. నారాయణ విధానాలు నచ్చకే పార్టీ వీడినట్లు ప్రచారం జరుగుతోంది.

-టిడిపి నుంచి వైసిపిలోకి ఐదుగురు కార్పొరేటర్లు
-జగన్ సమక్షంలో చేరిక
-మరో ఐదుగురు టచ్‌లో ఉన్నట్లు ప్రచారం.
-క్యాంపునకు టిడిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాలు ఎప్పుడు ఎలా మారుతాయో తెలియడంలేదు. నిన్నటి వరకు మేయర్ ఎన్నికల విషయంలో టిడిపి తిరుగే లేదని ప్రచారం జరిగింది. ఈ పరిణామాలను "ప్రజాశక్తి" బుధవారమే తెలిపింది. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 54 స్థానాలను వైసిపి గెలుచుకుంది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో 12 మంది తప్ప అంతా టిడిపిలో చేరారు. మంత్రి పి. నారాయణ వివిధ రకాల ప్రలోభాలతో, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రోత్సాహంతో అందరూ టిడిపిలో చేరారు. ఇటీవల నాలుగు సంవత్సరాలు మేయర్ పదవి కాలం ముగిసింది. వెంటనే అధికార పార్టీ నేతలు 40 మంది కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం కోరిన విషయం తెలిసిందే. ఈనెల 18న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. మేయర్ స్రవంతికి . వైసిపికి ఎలాంటి సంబంధమూ లేదని తొలుత ప్రకటించారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మేయర్ కావడం ఇష్టం లేని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అప్పటి నుంచి పావులు కదుపుతున్నారు. తాను ఐదుగురు కార్పొరేటర్లను పార్టీలోకి తీసుకొస్తానని, మేయర్ స్రవంతికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.పార్టీ అప్పటి నుంచి ఆచీ తూచీ వ్యవహరిస్తుంది. రాష్ట్ర రాజధాని వెళ్లిన అనిల్‌కుమార్ యాదవ్ జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 54 మంది కార్పొరేటర్లలో వైసిపికి 12 మంది ఉండగా, తాజాగా ఐదుగురు చేరారు. దీంతో వైసిపి బలం 17కి చేరింది. టిడిపి బలం 36గా ఉంది. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ స్థానం ఖాళీగా ఉంది. వైసిపి ఇచ్చిన షాక్‌కు టిడిపి నేతలకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరో ఐదుగురు టచ్‌లో ఉన్నారని వైసిపి నాయకులు ప్రచారం చేస్తున్నారు. దీంతో ఏం టిడిపి నేతలు క్యాంపు రాజకీయం మొదలు పెట్టారు. అందరినీ గోవాకు తీసుకెళుతున్నట్లు సమాచారం. 18 ఉదయం 10 గంటలకు నెల్లూరు తీసుకురానున్నారు. వైసిపి నేతలు క్యాంపును ప్రారంభించనున్నారు. మేయర్ స్రవంతికి మద్దతు ఇవ్వడంతోపాటు, వైసిపిలో చేర్చుకుంటున్నట్లు సమాచారం.

వైసిపిలోకి ఐదుగురు టిడిపి కార్పొరేటర్లు..!

గురువారం ఉదయం నుంచి నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ వెళ్లగా, ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి వెంట ఐదుగురు కార్పొరేటర్లు తాడేపల్లికు వెళ్లారు. మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్‌తో కలిసి జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. నెల్లూరు నగరం నుంచి మద్దిపాటి మస్తానమ్మ (6వ డివిజన్) ఓబుల రవిచంద్ర (5వ డివిజన్) కాయల సాహితి (51వ డివిజన్) వేనాటి శ్రీకాంత్‌రెడ్డి (16డివిజన్) నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి షేక్ ఫమిదా (34 డివిజన్) ఉన్నారు. వీరికి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి నేతల ఫిర్యాదు మేరకు రవిచంద్రను తాడేపల్లిలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.అధికారపార్టీ నేతలు పోలీసులతో కార్పొరేటర్లను బయపెట్టి మళ్లీ టిడిపిలోకి తీసుకురాడానికి చూస్తున్నట్లు తెలిసింది. దీనిని వైసిపి నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు

బాధితులకు సత్వర న్యాయం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ఎస్‌సి,ఎస్‌టి కేసులను పారదర్శకంగా విచారణ చేసి పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి బల్లి కల్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్‌పి డాక్టర్ అజిత వెజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. జిల్లాలోని నెల్లూరు, కందుకూరు, ఆత్మకూరు, కావలి డివిజన్ల వారీగా నమోదైన ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రతి కేసు వివరాలను ఆయా డివిజన్ల డిఎస్‌పిలతో చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేసు నమోదైన వెంటనే ప్రాథమికంగా విచారణ చేపట్టి, చార్జిషీటు దాఖలు చేయాల న్నారు.న్యాయపరంగా సహాయం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎంఎల్‌సి బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రతి కేసును పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన తీరు బాగుందని, ఇదేవిధంగా ఎప్పుడూ నిర్వహించాలని కోరారు. సభ్యులు సూచించిన అన్ని సమస్యలపై అధి.కారులు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు వంశీకష్ణ, పావని, డిఎస్‌పిలు శ్రీనివాసరావు, వేణుగోపాల్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మురళీ,గంధళ్ల శ్రీరాములు, ప్రభాకర్, యేసేబు డి, సాయిప్రసాద్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

మున్సిపల్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ఆందోళన గురువారం నాటికి 38వ రోజుకు చేరింది. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ వద్ద కార్మికులు ఆందోళన కారక్రమానికి ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె పెంచల నరసయ్య హాజరై మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల కు గత సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని, 60 ఏళ్లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన వారికి ఎక్స్గ్రేషియా చెల్లించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రూరల్ కార్యదర్శి ఏ. దేశమూర్తి, నాయకులు చెన్నయ్య, రమాదేవి నాగేశ్వరరావు, కామేశ్వరి, వి.లక్ష్మి, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

సాయం అందజేత

ప్రజాశక్తి- కందుకూరు :స్థానిక మార్కండేయ స్వామి గుడి దగ్గర ఓ ప్రయివేటు ఎలక్ట్రిషన్ నాగేశ్వరరావు పక్షవాతం కారణంగా అనారోగ్యంతో పోషణకి లేని స్థితిలో బాధపడుతున్నాడు. మానవత స్వచ్ఛంద సేవ సంస్థకుఈ విషయం తెలియడంతో స్పందించి నాగేశ్వరరావుకి గురువారం 5000 చెక్కును అందజేశారు. ఆ సంస్థ కార్యవర్గ అధ్యక్షులు గుర్రం చిన్న అల్లూరయ్య, వైస్ చైర్మన్ కోవూరు మాలకొండయ్య , సెక్రటరీ షేక్ గౌస్ మొహిద్దీన్ , జాయింట్ సెక్రెటరీ మోమిడి నాగరాజా , విశ్రాంత ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నారు. కరెంట్ షాపు నిర్వాహకులు రామయ్య బియ్యం బస్తా అందజేశారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సమితి కార్యదర్శి శీలం వెంకటేష్ అధ్యక్షతన ఉప్పు చెరువు మెయిన్ రోడ్ పాలిటెక్నిక్ కాలేజ్ పక్కన ఉన్న కపా ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వహించారు. దాతలు అందజేసిన దుప్పట్లను. జంగాల ప్రేమ్ బాబు, జంగాల నితీష్ పేదలకు అందజేశారు. అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు, కందుకూరి శివ, డి.రఘుపతి పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని ఉప్పుచెరువు ప్రాంతంలో స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ ప్రాంత ప్రజల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేపట్టి కనీస వసతులను కల్పించాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం ఉప్పు చెరువు ప్రాంత కాలనీవాసులతో కలిసి ఆయన సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ కి వింత పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉప్పు చెరువు ప్రాంతంలో దాదాపు 20 ఏళ్ల నుంచి నివాసముంటున్న ప్రజలకు రోడ్డు మార్గం లేకుండా కొందరు ఆక్రమణ చేసి వారికి ఇబ్బందులు కలిగిస్తున్నారన్నారు. ఇరిగేషన్ కు సంబంధించిన ఉప్పు చెరువు పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకుని ప్రయివేటు వ్యక్తులు వెంచర్లు వేస్తున్నారని, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినవారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. సిపిఐ నాయకులు యర్రంశెట్టి ఆనందమోహన్, చేవూరి దుర్గాప్రసాద్, ఉప్పుటూరి మాధవరావు, బి బాలబ్రహ్మాచారి కోటేశ్వరరావు ఉన్నారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -గుడ్లూరు :మండల నూతన తహశీల్దార్‌గా ఎ బాల్ కిషోర్ గురువారం విధుల్లో చేరారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్న బాలకిషోర్ అర్జీ దారుల సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. ఆయనకు కార్యాలయం సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ ఆర్ ఐ సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు వీఆర్వో చలమారెడ్డి తదితరులుఅభినందనలు తెలిపారు.

వెంకటేశ్వరపురంలో చోరీ

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక వెంకటేశ్వరపురం ప్రాంతంలోని అంబేద్కర్ కాలనీలో తాళాం వేసి ఉన్న ఓ ఇంటిలోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి 20 సవర్ల బంగారు ఆభరణాలు, రూ. 6 లక్షల 50 వేలు దొంగిలించారు. బాధితుల అనిత, మోజెస్ దంపతులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల తమ కుమార్తె వివాహం పుత్తురులో ఇటీవల నిర్వహించామని,ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 8. 30 గంటలకు తమ కుటుంబ సభ్యులందరూ పుత్తూరుకు వెళ్లామని, వివాహ పనులు ముగించుకోని తిరిగి గురువారం తెల్లవారు జామున 3 గంటలకు ఉదయం తమ నివాసాని చేరుకున్నా మన్నారు. ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గుర్తించామన్నారు. వెంటనే ఇంటిలోకి వెళ్ళి చూడగా వస్తువులన్నీ చిందరబందరగా పడిపోయి ఉన్నాయని, బీరువా తెరిచి ఉండటాన్ని గుర్తించామన్నారు. ఆ బీరువాలో దాచి ఉంచిన 20 సవర్ల బంగార ఆభరణాలు, రూ.6లక్షలా 50 వేలు నగదు దొంగతనం అయినట్లు గుర్తించామన్నారు. దీనిపై బాధితులు నవాబుపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ వెంకటేశ్వర్లు

గణితంను అర్థవంతంగా బోధించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి పరిచేలా గణిత బోధన చేయాలని ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావునగర్‌ను ఆయన సందర్శించారు. అనంతరం ఉదయం 8 నుండి 9 గంటల వరకు జరిగే గణిత బోధన సిడి గ్రేడ్ విద్యార్థులు రైజింగ్ స్టార్స్‌కు ఎ, బి గ్రేడ్ విద్యార్థులకు షైనింగ్ స్టాస్ జరిగే బోధనను పరిశీలించి గణిత ఉపాధ్యాయురాలు సునందను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పాఠశాల అసెంబ్లీకి హాజరై విద్యార్థులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞను చేయించి దాని ఆవశ్యకతను రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలు, సురక్షిత డ్రైవింగ్, అలవాట్లు హెల్మెట్ ధరించడం బెల్ట్ ధరించడం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల అకడమిక్ అభివృద్ధి చూసి పాఠశాల హెచ్‌ఎం షేక్ హసీనా, రమేష్ లను ప్రత్యేకంగా అభినందించారు.

కోతకు గురవుతున్న పెన్నానది గట్టు

ప్రజాశక్తి-సంగం

పరిశీలిస్తున్న అధికారులు

ఇటీవల వచ్చిన దిత్వా తుపాన్ ప్రభావంతో సంగం పెన్నానది డౌన్‌స్ట్రీమ్ ఎడమ వైపు గట్టు కోతకు గురవుతోంది. కోతకు గురవుతున్న ప్రాంతాన్ని తెలుగు గంగ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్‌కుమార్ రెడ్డి పరిశీలించారు. గట్టు కోతకు గురవుతున్న తీరును పరిశీలించిన అనంతరం, గట్టు రక్షణకు తీసుకోవాల్సిన తక్షణ, దీర్ఘకాలిక చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఎస్‌ఇ సుబ్రహ్మణ్యేశ్వర రావు మీడియాతో మాట్లాడుతూ దిత్వా తుపాన్ కారణంగానే గట్టు కోతకు గురవుతోందని తెలిపారు. దాని నివారణకు తాత్కాలిక మరమ్మతు పనులను తక్షణమే చేపడతామని తెలిపారు. అనంతరం, ప్రభుత్వం నుండి నిధులు మంజూరైన వెంటనే, గట్టుకు శాశ్వత రక్షణ కల్పించే విధంగా శాశ్వత పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్య తీవ్రతను ఉన్నతాధికారులకు, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇదిలా ఉంటే ఈ అత్యవసర పరిస్థితిపై ప్రభుత్వం త్వరగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని ఆయన తెలియజేశారు.

పెళ్లికానుక అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : గండిపాలెం ఎస్‌సి కాలనీకి చెందిన గొల్లపల్లి రమణయ్య మాణిక్యమ్మ కుమారుడు గొల్లపల్లి రవికి నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జ్ రెడ్డిబత్తిన ఉమా సాయిరాం రూ.5వేలు పెళ్లికానుకను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు ఆనందాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండిన దాంపత్య జీవితం కలగాలని హృదయపూర్వకంగా కలిసి ఉండాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబసభ్యులు స్థానికులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసేన నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-కావలి : కావలి ట్రంక్ రోడ్డు సెంటర్లో గత వైసిపి ప్రభుత్వం 4.9.23న దళితుడుకి చెందిన 175 నియోజకవర్గాలకు పోటీ చేయగలరా అని వైసిపి వారు రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీ పెట్టిన సందర్భంగా జనసైనికులు మూడు రోజులపాటు ఫ్లెక్సీ దగ్గర నిరసన తెలిపారు. తర్వాత వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వైసిపి నాయకులు కంప్లైంట్ ఇవ్వడం, అప్పటి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయానికి కోపం తెచ్చుకున్న మాజీ ఎంఎల్‌ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జనసైనికులపై అక్రమంగా అప్పటి మున్సిపల్ కమిషనర్‌తో కేసు నమోదు చేయించారు. దాని తాలూకా 17 మంది జనసైనికులు కోర్టుకు హాజరయ్యారు. గురువారం కావలి క్రిమినల్ కోర్టు మెజిస్ట్రేట్ ఈ కేసును పరిశీలించి, ఇందులో జనసైనికులది తప్పులేదని ఆ కేసును కొట్టివేశారు. ఈ సందర్భంగా జనసేన లీగల్ సెల్ రాజేష్, కేంద్ర లీగల్ సెల్ ప్రతాప్‌కు కావలి జనసైనికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

జొన్నపంట పరిశీలన

ప్రజాశక్తి-దుత్తలూరు

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సాగులో ఉన్న జొన్న ఎన్‌టిజె 5, శనగ జొన్న 11 పంటను శాస్త్రవేత్తలు డాక్టర్ వి.సురేఖ, డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా వనరుల శాఖ వ్యవసాయాధికారి ఎస్.ప్రేమ్‌నాథ్ పరిశీలించారు. మండలంలో శనగ పంటకు ప్రత్యామ్నాయంగా జొన్న పంటను 340 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. ముఖ్యంగా జొన్న పంటలో కత్తెర పురుగు ఆశించడం గమనించారు. దాని నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ అనే మందు లీటరు నీటికి 0.5 గ్రాముల పిచికారి చేయాలని తెలిపారు. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే నోవాల్యూరాన్ 5.25శాతం ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.9శాతం ఎస్‌సి అనే మందు లీటరు నీటికి 1.6 మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. శనగ పంటలో శనగ పచ్చ పురుగు, రబ్బరు పురుగు గమనించామని, ఈ పురుగుల నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ అనే మందు లీటరు నీటికి 0.5 గ్రాముల కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చిన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ మదన్‌మోహన్, వి.ఎ.ఎ.లు దినేష్, రైతులు, సి.అంజి రెడ్డి, వి.శ్రీనివాసులు రెడ్డి, ఆర్.రామిరెడ్డి, కె.రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజానికి కృషి

ప్రజాశక్తి-కావలి

విద్యార్థులకు శ్రద్ధ అవసరం, మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యమని కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షులు, ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం పిబిఆర్ విశ్వోదయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఆధ్వర్యంలో భారీ యాంటీ-డ్రగ్, యాంటీ-ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఆర్‌డిఒ సూచన మేరకు డ్రగ్ దుర్వినియోగం, ర్యాగింగ్‌పై జీరో టాలరెన్స్ వైపు సంస్థ నిబద్ధతను బలోపేతం చేయడానికి, ఇన్‌స్టిట్యూట్ యాంటీ-ర్యాగింగ్ సెల్, యూత్ రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల పొంచివున్న సామాజిక పరిణామాలను, అలాగే ర్యాగింగ్ కార్యకలాపాలపై కఠినమైన చర్యలను గురించి వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనిల్ కుమార్ మాట్లాడుతూ సురక్షితమైన, మాదకద్రవ్యాలు లేని, సహాయకారిగా ఉండే అకడమిక్ వాతావరణాన్ని నిర్వహించడానికి సంస్థ తీసుకుంటున్న చర్యలను వివరించారు. కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే ఆరోగ్య ప్రభావం, నష్టాలను వివరించారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఎజిపి పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ యాంటీ-ర్యాగింగ్, యాంటీ-డ్రగ్ చట్టాలకు సంబంధించిన న్యాయపరమైన చర్యలు, శిక్షలు, జరిమానాలు, విధానాల గురించి వివరించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు డి.రవిప్రకాష్, వి.ప్రసన్న కుమార్, ఎస్.ప్రణీత్, జి.పావనకృష్ణ, కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.గిరీష్ గాంధీ, యాంటీ-ర్యాగింగ్ సెల్ కన్వీనర్ ప్రొఫెసర్ పి.ఈశ్వరయ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కె హరినారాయణ రెడ్డి, ఆరికట్ల మధుసూదనరావు, గొట్టిపాటి మనోరమ, సభ్యులు బెజవాడ అభిసాగర్ పాల్గొన్నారు.

జీవనోపాధికి రాజకీయ గండి..

- ఉపాధిని నమ్మి రోడ్డుపాలయ్యాం..
- ఖాళీగా దర్శనమిస్తున్న రేషన్‌బియ్యం బండ్లు..

ప్రజాశక్తి-ఉదయగిరి

ఇంటిముందు ఖాళీగా ఉన్న ఎమ్‌డియు వాహనం

కుటుంబ జీవనమే ఆధారంగా ఎంతగానో నమ్మి అధిక వడ్డీలతో రేషన్ పంపిణీ బియ్యం ఎమ్‌డియు ఆపరేటర్‌గా నగదును చెల్లించి బాధ్యతలు చేపట్టామని, ఆ గడువు ముగియడంతో రాజకీయ శాపమై ఎంతగానో సంతోషంగా ఉండే తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని పలువురు ఎమ్‌డియు ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి కొత్తగా తీసుకొచ్చిన ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలానికి ఆరు ఎమ్‌డియు ఆపరేటర్లుగా వాహనాలను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఆ వాహనాలకు రూ.73వేలు చెల్లించామని బ్యాంకు ఛార్జెస్ లోను అదనపు ఛార్జెస్ భరించామన్నారు. బండిలు తీసుకున్నాం.. మొదలు లేబర్ పెట్రోల్ ఛార్జీలతో అల్లాడమని అప్పట్లో రూ.73 పెట్రోల్ ఖర్చు ఇచ్చి రూ.110 పెరిగిన అదే పద్ధతిలో పెట్రోల్ ఖర్చులు ఇవ్వడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. లేబర్ ఖర్చు కూడా రోజురోజుకు పెరిగిపోయేదన్నారు. 600 నుండి 800 వరకు లేబర్ ఛార్జీలు చెల్లించామన్నారు. ప్రభుత్వం ఎమ్‌డియు ఆపరేటర్లకు రూ.18 వేలు ఇస్తూ అందులో రూ.3వేలు వాహనంకు పట్టుకోగా మిగతా నగదులో పెరిగిన ఖర్చులు బరాయిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బతుకు బండిని సాగించామన్నారు. ప్రభుత్వం అప్పుడు సబ్సిడీ 40శాతం 60శాతం నగదు చెల్లించేలా జిఒ చేయగా మళ్లీ జగన్ ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీలకు 90శాతం సబ్సిడీని కల్పించి బండిని అప్పగించే ప్రయత్నం చేసిందన్నారు. అప్పటినుండి ప్రతినెలా రూ.3వేలు నగదును చెల్లింపులు బ్యాంకు ద్వారా జరుగుతున్నాయన్నారు. ఎంతో కష్టపడి ఎన్ని కష్టనష్టాలు వచ్చినా కరోనా క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబాల ప్రాణాలు ప్రాణంగా పెట్టి ప్రజలకు నిత్యవసర వస్తువులను అందజేశామన్నారు. కుటుంబ జీవనాధారంగా సాగిస్తూ ముందుకు సాగుతున్నామని ఇలాంటి తరుణంలో ప్రభుత్వం మారడంతో వాహనాలు గ్రామాల్లో ఇళ్ల ఎదుట దర్శన మిస్తూ తమ కుటుంబాలను రోడ్డుపాలు చేశాయన్నారు. అప్పటి నుండి నేటి వరకు చేసే పని లేక పిలిచేవారు కరువై కుటుంబ జీవనం భారంగా మారిందని ప్రస్తుత ప్రభుత్వం శాసనసభ్యులు కాకర్ల సురేష్ సంబంధిత అధికారులు తమ బాధలను కుటుంబ పరిస్థితులను గుర్తించి వాహనాలకు బ్యాంకు క్లియరెన్స్‌ను పూర్తి చేయించి వాహనాలను తమకు అప్పగించి కుటుంబ జీవనాధారాలకు అండగా నిలవాలని కోరారు.

ప్రజా సంఘ నేత కాకు వెంకటయ్య ఆవేదన..

మండలంలో ఆరుగురు ఎమ్‌డియు ఆపరేటర్‌గా ప్రజలకు సేవలు అందించి నేడు జీవనాధారం కరువై కుటుంబాలు వారికి భారం అయోమయ స్థితిలో ఉన్నారని వారిని ఆదుకునే బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. అనారోగ్యంతో ఓ ఎమ్‌డియు ఆపరేటర్ మరణించారని మిగిలిన ఐదుగురు ఎమ్‌డియు ఆపరేటర్‌ను వారి కుటుంబాలను ఆదుకొని వారికి అండగా ఈ ప్రభుత్వం నిలుస్తుందని వారి కుటుంబ సభ్యులతో పాటు ప్రజాసంఘ వాదిగా తాము కూడా ప్రభుత్వానికి విన్నవిస్తున్నామన్నారు. నాలుగు సంవత్స రాలు ప్రజలకు సేవలు అందిస్తూ వారి వృత్తితో ప్రజల సేవలను కరోనా కష్టకాలంలో కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించారన్నారు. అలాంటి వారికి ఈ ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.

చికిత్స పొందుతూ ఆవాజ్ ఉపాధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి-ముత్తుకూరు : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండల ఆవాజ్ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్.సిరాజ్ చెన్నైలోనే ప్రయివేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఈ విషయాన్ని మండల సిపిఎం కార్యదర్శి గడ్డం అంకయ్య తెలియజేశారు. మండల కేంద్రంలో రోడ్డు వెంబడి పండ్ల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే ఆయన చనిపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.

సైకిల్ యాత్రకు ఘనస్వాగతం

ప్రజాశక్తి - కావలి

సైకిల్‌యాత్రకు స్వాగతం పలుకుతున్న సిఐటియు నాయకులు

ఎపి ఈ, మీ సేవా కాంట్రాక్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి నుండిఅమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం కావలికి చేరుకుంది. ఈ యాత్రలో పాల్గొన్న ఉద్యోగులు నాగేశ్వరరావు, ఉమా మహేష్, సునీల్‌లకు పూలతో బృందావనం కాలనీ వద్ద సిఐటియు నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె రెహానా బేగం మాట్లాడుతూ ఈ మీ సేవ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించిందని 18 సంవత్సరాలు సర్వీసు ఉన్న యువతీ యువకులను పర్మినెంట్ చేయాల్సింది పోయి అక్రమంగా రాజకీయ కక్షతో తొలగించటం దుర్మార్గమన్నారు. ఇలా తొలగించటం నిరుద్యోగాన్ని పెంచడమేనని ఇప్పుడు వీరి కుటుంబాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు తిరిగి వారిని విధులలోకి తీసుకని వీరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వీరి పోరాటానికి సిఐటియుగా పూర్తి మద్దతును ఇస్తుందని ఇది పోరాటాలు విజయవంతం కావాలని న్యాయం జరిగేంత వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు పి తిరుపాలు, నాయకులు పసుపులేటి పెంచలయ్య, జె బాబు వై క్రాంతి కుమార్, ఎం పోలయ్యతో పాటు ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : జౌహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం కోసం 13న జరుగనున్న 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సంబంధించి దర్గా మిట్ట జెడ్‌పి హైస్కూల్‌లో సిబ్బందితో విద్యాలయ ప్రిన్సిపాల్ కె.పార్వతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పరీక్ష దేశవ్యాప్తంగా జరుగుతుందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్ జెరాక్స్ కాపీ, బ్లూ / బ్లాక్ బాల్ పాయింట్ పెన్, పాడ్ తెచ్చుకోవాలన్నారు. ఎగ్జామ్ సెంటర్‌కు ఉదయం 10.30 గంటలకు చేరుకోవాలో తెలిపారు. సమావేశంలో 20మంది సఎల్‌ఒలు, 20మంది సఎస్‌లు పాల్గొన్నారు.

రైతుల ఆందోళన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

జెసిబిని అడ్డుకుంటున్న రైతులు

మండలంలోని శ్రీకొలను గ్రామ పంచాయతీ లోని మేత పొరంబోకు స్థలంలో సోలార్ ఏర్పాటు చేయడానికి అధికారులు జెసిబిని సైతం తీసుకొచ్చి ఆ ప్రాంతాన్ని చదువు చేస్తుంటే ఆ గ్రామ రైతులు అడ్డుకొన్నారు. అనంతరం ఎంపిపి పద్మజారెడ్డి, రైతులు మాట్లాడుతూ శ్రీకొలను గ్రామ పంచాయతీకి సంబంధించిన 41 సర్వే నెంబర్‌లో సుమారు 32 ఎకరాలు సోలార్ సెట్ చేయడానికి జెసిబిలు తీసుకొచ్చి చదును చేస్తుంటే, ఆ ప్రదేశానికి తమ గ్రామస్తులు తాము వెళ్లి ఆపడం జరిగిందని, గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎలాంటి తీర్మానం లేకుండా, ఆ ప్రదేశాన్ని సోలార్ సెట్ వారికి ఎలా అప్పగిస్తారని, గ్రామంలో సుమారు పదివేల మేకలు, 3వేల గేదెలు ఆ పోరంబోకు భూమిలోనే రైతులు నిరంతరం మేపుకుంటూ ఆ వచ్చిన సంపాదనతో వారి జీవనాన్ని కొనసాగిస్తుంటార ని, ఆ స్థలాన్ని ఆక్రమిస్తే గ్రామ రైతుల జీవనం కష్టమవుతుందని, తాము వేరే ప్రాంతానికి వలస వెళ్లిపోయే పరిస్థితికి పూనుకోవడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క సెంటు భూమి కూడా ఇక్కడ ఆక్రమ చేసేదానికి ఎట్టి పరిస్థితుల్లో తమ గ్రామ రైతులు ఒప్పుకోరని, ఎంతకైనా తాము సిద్ధమని, ఆక్రమించడానికి తమ గ్రామమే చిక్కిందా అని, ఇదే మండలంలో మరి కొన్ని ప్రాంతాలలో ఖాళీ భూములు ఉన్నాయని అక్కడ ఏర్పాటు చేసుకోవాలని, హితవు పలికారు. ఇదే విషయంపై తహశీల్దారు అనిల్‌కుమార్‌ను ఫోన్ లైన్ల సంప్రదించగా పంచాయతీ తీర్మానం అవసరం లేదని, ఆ భూమి ప్రభుత్వం సంబంధించిందని తెలియజేశారు. అనంతరం శ్రీ కొలను గ్రామస్తులు తాము రేపు కలెక్టర్‌ను సంప్రదిస్తామని అంతవరకు ఎలాంటి పనులు చేయరాదని తెలియజేయడంతో అక్కడి నుంచి రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికా రులు, సోలార్ సిస్టమ్ సంబంధించిన వారు ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి శేషారెడ్డి, కల్లూరు మోహన్ రెడ్డి, మొరం మహేంద్ర, నూకరాజు బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల రక్షణ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - కావలి

బహుమతి అందజేస్తున్న దృశ్యం

సమాజంలో మానవ హక్కుల రక్షణ చట్టం 1993పై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలో విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మానవ హక్కుల రక్షణ చట్టాలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాలకొండా రెడ్డి మాట్లాడుతూ దేశంలో మానవ హక్కుల రక్షణ చట్టం 1993 పార్లమెంట్లో తీసుకొచ్చారని తెలిపారు. ఈ చట్టం ద్వారా ఎప్పుడైనా పౌరులకు మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు రక్షణ కోసం ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. కేంద్రస్థాయిలో జాతీయ మానవ హక్కుల కమిషన్, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేసినారని తెలిపారు. హక్కులకు ఉల్లంఘన జరిగినప్పుడు కోర్టులో గానీ మానవ హక్కుల కమిషన్ ద్వారా గానీ రక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, కరస్పాండెంట్ జ్యోతి శ్రీ, జవహర్ భారతి కళాశాల రిటైర్ లెక్చరర్ కృష్ణ ప్రసాద్ పాల్గొని ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించారు. తదనంతరం జరిగిన మానవ హక్కులపై వ్యాసరచన పోటీల్లో పాఠశాల విద్యార్థులు గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులున్నారు.

బోగోలు చెరువు కలుజు ధ్వంసం

ప్రజాశక్తి-బిట్రగుంట


కలుజు గండిని పరిశీలిస్తున్న అధికారులు

బోగోలు మండలంలోని బోగోలు సాగునీటి చెరువు దక్షిణ కలుజు ధ్వంసం ఆక్రమణదారుల పనేనని, తక్షణం వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, నీరు వృథా కాకుండా తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని బోగోలు చెరువు సాగునీటి సంఘం సభ్యులు, వెంకటేష్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రైతులు ఇరిగేషన్ ఎఇ జితేంద్ర రెడ్డికి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎఇ చెరువు కలుజును మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఇ జితేంద్ర మాట్లాడుతూ బోగోలు చెరువు కలుజుకు తాత్కాలిక మరమ్మతులు చేపడుతామని, వేసవిలో నీళ్ళ తగ్గిన తరువాత శాశ్వత మరమ్మతులు చేస్తామన్నారు. బోగోలు చెరువు లోతట్టు ప్రాంతాలలో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన కొందరు వ్యక్తులే ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారని రైతులు ఆరోపిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు శ్రీధర్, పలువురు రైతులున్నారు.

14న గండ్లవీడులో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రణీత్ ఆదేశాల మేరకు, ట్రస్ట్ సభ్యుడు తోడేటి అశోక్ 14వ తేదీ ఆదివారం జరగనున్న మెడికల్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆత్మకూరు మండలం గండ్లవీడు గ్రామాన్ని సందర్శించారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సహకారంతో పంచాయతీ కార్యాలయ భవనంలో క్యాంప్ నిర్వహించేందుకు అవసరమైన అనుమతులను పొందారు. ఈ క్యాంప్ ద్వారా గండ్ల వీడు, పడకండ్ల, ఎర్రబల్లి బొట్టికర్లపాడు, వెన్నవాడ తదితర గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్యుల సలహాలు, బిపి, షుగర్ పరీక్షలు వంటి సేవలు ఉచితంగా మందులు అందించనున్నట్లు అశోక్ తెలిపారు.

27న పెన్షనర్ల నూతన కమిటీ సమావేశం

ప్రజాశక్తి-కావలి

కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ నూతన కమిటీ ఎన్నిక తేదీ 27 శనివారం ఉదయం 9 గంటలకు పెన్షనర్స్ భవన్‌లో జరుగుతుందని సంఘ అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రకటనలో తెలిపారు. కావున పెన్షనర్లందరూ తప్పక హాజరై నూతన కమిటీ ఏర్పాటుకు తోడ్పడవల సినదిగా ఆయన పిలుపునిచ్చారు.

కలెక్టర్‌ను కలిసిన సాయిప్రసాద్

ప్రజాశక్తి-కావలి



నెల్లూరు లో గురువారం జిల్లా విజి లెన్స్ మానిటరింగ్ కమిటీ అనంతరం నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను జిల్లా ఎస్‌సి అండ్ ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌తో మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన కేసులలో దర్యాప్తును వేగవంతం చేసి అర్హులైన బాధితులకు నష్ట పరిహారం త్వరగా అందించి, న్యాయం చేయాలని సాయి ప్రసాద్ కోరారు.

తాళ్ల వెంకయ్యకు ఘన నివాళులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన సిపిఎం సీనియర్ నాయకులు తాళ్ల వెంకయ్యకు పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పెనుబల్లి గ్రామంలో గురువారం తాళ్ల వెంకయ్య ఉత్తరక్రియలో సిపిఎం నాయకులు పాల్గొని ఆయనకు సంతాపం తెలియజేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడిగా తాళ్ల వెంకయ్య ప్రజలకు, పార్టీకి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. గ్రామస్తులు ఆయనకు నివాళులు అర్పించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు, సిపిఎం మండల అధ్యక్షులు, గండవరం శ్రీనివాసులు, పుత్తేటి మల్లికార్జున, పెనుబల్లి శాఖ కార్యదర్శి నన్నం మాధవరావు, సిపిఎం సీనియర్ నాయకులు చిరమణ జానకిరామయ్య, తంబి రమణయ్య, విస్స మునిస్వామి, సురేష్, మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎఐటియుసి కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న ఎఐటియుసి నాయకులు

కావలి ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కావలి పట్టణ కార్యాలయంలో గురువారం యూనియన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ సమావేశంలో 12మంది కమిటీ సభ్యులు యూనియన్ నూతన గౌరవఅధ్యక్షులు ఎన్నికను ఆమోదించిన సందర్భంగా కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లె అంకయ్య అనుమతితో ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో రిటైర్డ్ అయిన గతంలో కావలి నియోజకవర్గంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ కామ్రేడ్ ఎం.వెంకటేశ్వర్లును యూనియన్ నూతన గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. 60యేళ్లు దాటిన వారి స్థానంలో మరణించిన వారి కుటుంబానికి ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పారిశుధ్య కార్మికులకు సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనె,యూనిఫారం, గ్లౌజ్‌లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, డైలీ వేజ్ కార్మికుల జిల్లా మినిమం వేజ్ జిల్లా కలెక్టర్ 2025-26 పెరిగిన ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ వర్కర్స్ కమిటీ పారిశుధ్య కార్మికులకు వేతనం రూ.597 లుగా నిర్ణయించారని కమిటీ ఏదైతే నిర్ణయించిందో ఆ మేరకు డైలీ వేజ్ వర్కర్స్ వేతనం మున్సిపల్ అధికారులు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణమే అమలు చేయాలని మున్సిపల్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమానికి సన్న సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష కార్యదర్శి వై.ఆదినారాయణ, టి వెంకటేష్, ఆర్సి మాలకొండయ్య, పి సుబ్బరాయుడు, సుభాని, ప్రభావతి, శ్రీను, దమ్ము దర్గాబాబు, వెంకటరమణయ్య, డ్రైవర్స్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Bharadwajini Musunuru (Old name), Residing at Nelaturu, Nellore - 524344, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

VEMIREDDY BHARATHI

(New name)

W/o. Balakrishnareddy

Here by declare that both names are one and the same Person.

In the Court of the Principal District Judge : Nellore

E.P.No. 594 / 2025

E.Arb. C.No. ID C966982799

APAC Financial Services Private Limited., Branch Office at Kavali, Rep.by its Letter of Authority Holder and Authorized Signatory, Branch Manager (Employee ID APACGP4638) **Mr. Dasari Vijaya Kumar** - D.Hr./Petitioner

Vs

1. Butti Venkata Ramanaiah
2. Butti Anuradha - J.Drs / Respondents

Notice

To,
JDR-2. Butti Anuradha,
W/o **Butti Venkata Ramanaiah,**
Residing at Bodagudipadu Village,
Dagadarthi Mandal, SPSR Nellore District.

పై నెంబరున డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 2వ జె.డి.ఆర్ తాలూకూ స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి.దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21 రూల్ 54 (1ఎ) నోటీసు నిమిత్తం **తే19-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.సునీల్ కుమార్ సింగ్, B.A.L., B.L.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the III Addl. District Judge : Nellore
O.S.No. 61 / 2021

1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni - Plaintiffs

Vs

1. Degapudi Vamsi Krishna,
and 6 others - Defendants

Notice to 3rd Defendant

Pachipala Phani Kumar Reddy,
S/o **Srinivasula Reddy,** resident of Door No. 1-633A, Satyavathi Nagar, Chinna Padugupadu Village, Kovur Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాదులు దావా షెడ్యూలు ఆస్తులను భాగపంపకములు జరిపించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పార్టీషన్ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

చుండూరి శ్రీహరి నారాయణరావు, బి.ఎ., బి.ఎల్.,
వాదుల తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the VI Addl. District Judge: Nellore
E.P.No. 26 / 2018
O.S.No. 43 / 2013

Penumalli Gopal Reddy - Decree Holder

Vs.

1. Pulusu Ramanamma
2. Pulusu Vani Prasad
3. Pulusu Vandana
4. Pulusu Gnanesh - Judgement Debtors

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేది: **02-01-2026**న ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

A- SCHEDULE

Item No. 1: Sri Potti Sriramulu Nellore Registration District, Nellore Sub- Registration, Nellore Municipal Corporation, Nellore Town, Vedayapalem area, Patta No. 43, Old Survey No. 60/9B, new Survey No. 40/1, Municipal Ward No. 26/1, near door No. 1600, Plot No. 4 an extent of 60 ankanams of site within the following boundaries.
East: Plot belongs to Puvvada Subba rathnam, South: Plot belongs to Ayitha Audilakshamma, West: Item No. 2 site, North: Municipal Road.

Item No. 2: Plot No. 3 an extent of 18 ankanams 75 sq.feet or 125-418 sq. feet of site on eastern side of 60 ankanams of site within the following boundaries.
East: Item No. 1 site, South: Plot belongs to Sreedhar Reddy, West: Remaining site in this plot belongs to Tallapaka Sarojanamma, North: Municipal Road.
An undivided extent of 7-875 ankanams or 52-675 sq. Mts of vacant site out of total extent of 78 Ankanams 75 Sq. feet of site under two items with all easement rights.

B- SCHEDULE

Flat No. 301 in the third floor measuring 1622 sq. feet (including common area) in **SRI BALAJI PARADISE** residential complex proposed tobe built in A- Schedule property boundaries.
East: Open to sky, South: Open to sky West: Common corridor to some extent, open to sky to some extent and lift and stair case to some extent. North: Open to sky.
Within these boundaries an extent of 1622 sq. feet of RCC flat with all easement rights.

DHR Value of Rs. 17,00,000/-
Amin Value of Rs. 34,00,000/-
Market Value of Rs. 30,81,800/-

వి.రాధామనోహర్ **B.Com., B.L.,**
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 437 / 2024

Andhra Pradesh Grameena Bank, Erstwhile Andhra Pragathi Grameena Bank, Haranathapuram Branch, Nellore. Rep. by its **Branch Manager** - Plaintiff

Vs

1. Mannepalli Rajeswari
and another - Defendants

Notice

To,
D2. Pullalacheruvu Subba Reddy,
S/o **Sesha Reddy,**
residing at D.No. 28/3/465,
Kisan Nagar, Nellore City,
SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే19-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

చుక్కా రమేష్, B.Com., B.L.,
షేక్ రూహి, M.Sc., L.L.B.,
యస్.సుధీర్, M.Sc., L.L.B.,
కె.హిమబిందు, M.B.A., L.L.B.,
కె.కిషోర్, B.Tech., L.L.B.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

ప్రకటన

నాక్లయింట్ అయిన శ్రీమతి **అక్కరాజు లక్ష్మీ రాజ్యం,** భర్త **వెంకట్రామయ్య,** ప్రస్తుత నివాసం ప్లాటు నెం.367, తల్పగిరి కాలనీ, బుజబుజ నెల్లూరు, నెల్లూరు కార్పోరేషన్ అను వారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా:- నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్‌లో చేరిన నెల్లూరు రూరల్ మండలం బుజబుజ నెల్లూరు ఏరియా "తల్పగిరి ప్లాట్లలో" సర్వే నెం.11 రు లోని నెం.367 రు ప్లాటు విస్తీర్ణం 33 1/3 అంకణములు లేక 266.66 చదరపు గజములు స్థలము యిందులోని 746 చదరపు అడుగులు ఆర్.సి.సి. మిద్దెయిల్లున్నూ నా క్లయింటుకి తన భర్త గారు అయిన **అక్కరాజు వెంకట్రామయ్య** తండ్రి **వాసుదేవ శర్మ** గారు రిజిష్టర్డు శెటిల్‌మెంటు పత్రం **తే16-09-2016 డాక్యుమెంటు నెం. 1414/2016** (ఎస్ఆర్ఓ, బుజబుజ నెల్లూరు) ద్వారా చెందజేసినారు. సదరు ఒరిజినల్ డాక్యుమెంటును కవర్‌లో పెట్టుకొని నా క్లయింటు **తేది: 02-12-2025** దిన తన నివాసం నుండి బాలాజీనగర్‌కు వెళ్లి అక్కడ కొనుగోలు దారులకు చూపించి బాలాజీనగర్ సెంటర్‌లో ఉన్న జెరాక్స్ షాపు వద్దకు పోవుచుండగా మార్గమధ్యములో ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ ఒరిజినల్ డాక్యుమెంటు కనిపించలేదని తెలియజేయుచున్నారు. సదరు ఒరిజినల్ **డాక్యుమెంటు నెం.1414/2016 రు** ఎవ్వరికైనను దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సదరు ఒరిజినల్ డాక్యుమెంటును ఉపయోగించి ఎవ్వరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవు. అవి నా క్లయింట్‌ను బద్ధగించవు.

కె.ఎల్. నారాయణ రావు, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, డోరు నెం.23/1039, మిద్దెపైన,
జిల్లా కోర్టు బిల్డింగ్ ఎదురు,
నిజామ్స్ హాస్పిటల్ రోడ్డు, అరవింద్ నగర్,
నెల్లూరు-3, సెల్: **93900 16123**

మెరుగైన విద్యుత్తు సరఫరా చేయడమే లక్ష్యం

మాట్లాడుతున్న ఎస్.ఇ కె.రాఘవేంద్రం

ప్రజాశక్తి-నెల్లూరు: వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ను అందించడమే మన ప్రథమ కర్తవ్యం దీనిని దష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు ఉద్యోగ బాధ్యతలు చేపట్టాలని ఎస్.ఇ కె.రాఘవేంద్రం అన్నారు. గురువారం విద్యుత్తు భవన్‌లోని స్కాడా విభాగంలో రూరల్ డివిజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదలను అరికట్టాలని రైతులకు, వినియోగదారులకు విద్యుత్ ప్రమాదలు జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహనా కల్పించాసిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందని కావున అవగాహనా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని తెలియచేశారు. చిన్న చిన్న తప్పిదాల వల్ల భారీ మూల్యం చెల్లించవలసి వస్తుందని ఇది చాలా బాధాకరం అని తెలిపారు. ప్రభుత్వం వారు విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా పూర్తిస్థా యిలో అవగాహనా కల్పించాలని ఆదేశాలు కూడా ఇచ్చారని తెలిపారు.ట్రాన్స్ఫార్మర్ మెయింటనెన్స్ ఖచ్చితంగా చేయాలని అలా చేయక ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోతే మర మ్మత్తులకు అయ్యే ఖర్చు సంస్థపై పెనుభారం పడుతుందని ఇది సంస్థ మనుగడకే కష్టమన్నారు. విద్యుత్ అంతరాయల వల్ల సంస్థ కు చెడ్డపేరు వస్తుందని అది మంచిది కాదని అంతరాయలు లేకుండా చూడవలసిన బాధ్యత ప్రతి సెక్షన్ ఆఫీసర్ పై ఉంటుందని తెలిపారు. విధుల్లో ఆలస్తం వహిస్తే అధికా రులు,సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. పనుల్లో నాణ్యత ప్రమా ణాలు తప్పనిసరిగా పాటించాలని పాటించని పక్షంలో సంబంధిత అధికారులు సిబ్బంది వినియోగదారునికి పరిహారం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. సమా వేశం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్స్ (ఇన్ చార్జి) లక్ష్మి నారాయణ,డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్స్ ప్రభాకర్, రాము, సుబ్రహ్మ ణ్యం, సురేష్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ సుబ్బారావు, ఏడుకొండలు అసిస్టెంట్ ఇంజనీర్స్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులను ఆదుకునేది టిడిపియే..

ప్రజాశక్తి-కావలి: రాష్ట్రంలో వికలాంగుల కష్టాలను తీర్చుతున్నది తెలుగుదేశం పార్టీ యేనని, వైసిపి నాయకుడు ఆవుల నాగేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకట్రావు పేర్కొన్నారు. వికలాంగుల కార్పొరేషన్ అనేది నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిందన్నారు. వికలా ంగుల కార్పొరేషన్లలో ట్రిసైకిల్, వీల్‌ఛైర్స్, చెక్కర్రాలు, సంక కర్రల, హీరింగ్ ఎయిడ్స్, ఆర్‌టిసి బస్‌పాసులు, అన్ని కార్పొరేషన్ ఏర్పడినాక ఎన్‌టిఆర్‌తో ప్రారంభమైందన్నారు. కార్పొరేషన్లలో ఎంతోమందికి ఉపాది కలుగుతున్నదన్నారు. అన్న ఎన్‌టిఆర్ రూ.30 ప్రారంభిస్తే, చంద్ర బాబు నాయుడు రూ.6వేలు, రూ.15వేలు ఇప్పుడు పెన్షన్లు వస్తున్నాయని తెలిపారు. జగన్ సి.ఎం.గా లోన్‌లు తీసివేశాడన్నారు. వికలాంగులకు పెండ్లి కానుక తీసివేశాడని, 8. బాక్ లాగ్ పోస్టు తీసివేశారని తెలిపారు. వికలాంగులకు ఫ్రీబస్ ప్రయాణం, వికలాంగులకు ఎక్స్ అఫీషియో సభ్యుడు, స్థానిక సంస్థల్లో గౌరవం కల్పించటం, వినికిడి లోపం ఉన్న వారికి డిగ్రీ కళాశాల ఏర్పాటు, అమరావతిలో వికలాంగుల భవనం, సంస్థలోన్లు పునరుద్ధరణ, క్రీడలలో సమాన అవకాశం, 250 ఎకరాలు విశాఖ పట్టణంలో ఏర్పాటు, బహుళ అంతస్తుల గ్రెండ్ ఫ్లోరు వికలాంగులకు కేటాయింపు అన్నింటిలో దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తుంటే, ఆవుల నాగేంద్ర అవాకులు.. చవాకులు.. పేలడం క్షమార్హం కాదని మండవ హెచ్చరించారు.

సమాజాభివృద్ధికి దాతల భాగస్వామ్యం

ప్రజాశక్తి-నెల్లూరు: సమాజాభివద్ధిలో దాతలు భాగస్వామ్యం కావడం అభినందనీయమని కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. గురువారం నగరంలోని ఆర్‌టిసి బస్టాండు ప్రాంగణంలో జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని 27 బస్‌స్టేషన్లకు సంబంధించి ఎ.ఎం.ఆర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పి.వి.ఆర్ ఇంజనీర్స్, కాంట్రాక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల సహకారంతో సమకూర్చిన మెగా స్వచ్ఛ ఆర్‌టిసి పరికరాల పంపిణీ మేళా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల రోజూవారీ ప్రయాణంలో ఆర్‌టిసిది కీలకపాత్ర అన్నారు. 80శాతం పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ సేవలు వినియోగించుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలకు, సంస్థకు మధ్య ఉన్న అనుబంధం విడదీయలేనిదన్నారు. అటు వంటి గొప్ప సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, హామాలీలకు అవసరమైన డస్ట్‌బిన్లు, బకెట్లు, స్వెట్టర్లు, ఆప్రాన్లు, రెయిన్‌కోట్లు, క్లీనింగ్ లిక్విడ్స్ మొదల్కెన పరికరాలను తమ సొంత నిధులు రూ.22 లక్షలు వెచ్చించి సమకూర్చిన దాతలు ఆల్తూరి మహేష్‌రెడ్డి, పి.వి. రమణయ్య నాయుడును కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దించారు. అనంతరం ఆర్‌టిసి లో ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్లు, కండక్టర్లకు కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించారు. కార్మికులకు పరికరాలను, స్వెట్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డ్కెరెక్టర్ నాగేంద్ర ప్రసాద్, ఎఎంఆర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రాజెక్టు అధికారి నాగేశ్వరరావు, పివిఆర్ ప్రైవేటు లిమిటెడ్ నిర్వాహకులు పోతుగుంట వెంకటర మణయ్యానాయుడు, ఆర్టీసీ సిటిఎం రమేష్‌బాబు, సిఐ సునీత, సివిల్ ఎఇ సుభాషణరావు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా యూరియా పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాకు రబీ 2025-26 గాను అన్ని పంటలకు అవసరమైన 94383 మెట్రిక్ టన్నులు యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి, పి. సత్యవాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు నాటికి 3593 మెట్రిక్ టన్నులు జిల్లాలో ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెల చివరి నాటికి జిల్లా రైతాంగానికి 52902 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికే 42834 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేశామన్నారు. ఈ నెల చివరి నాటికి మరో 19000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుంటుందన్నారు. ఈ నెల 10వ తేది నాటికి జిల్లాలో మొత్తం 31455 మెట్రిక్ టన్నులు యూరియా విక్రయిం చామన్నారు. ఈ నెల చివరి నాటికి 19000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అన్నారు. ఎట్టిపరిస్థి తుల్లో నిర్ణీత ధర కంటే అధికంగా చెల్లించరాదని, రైతులు యూరియాను కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా డీలర్ నుండి రసీదు పొందాల న్నారు.ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సష్టించినా, ఎం.ఆర్.పీ ధరలకు మించి విక్రయించినా, లేదా ఎరువులను మళ్లింపునకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారి లైసెన్సులు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం - 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లకు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు కృషి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-ను రద్దు పరచాలని కోరుతూ, ప్రజల పక్షాన నిలిచిన న్యాయవాది ఎలమంజుల బాలాజీ అని, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య అన్నారు. హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది ఎలమంజుల బాలాజీని, వెంకటరమణయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. వెంకటర మణయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు గురువారం విచ్చేసిన సందర్భంగా ఆత్మీయ పూర్వకంగా ఆయనను కలిసినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందున్నారని

ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి

టింబర్ డిపో ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: కావలిపట్టణంమద్దూరుపాడు సమీపంలో గురువారం ధరణి సామిల్ అండ్ టింబర్ డిపోను ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్యనిర్వాహకులు, వార్డు నాయకులు ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎల్ఎ రిబ్బన్ కట్ చేసి, ధరణి సామిల్ ప్రాంగణాన్ని సందర్శించారు. తరువాత డిపో యజమాని రమేష్ బాబు కుటుం బానికి శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కావలి పరిసర ప్రాంతాల్లో చెక్కల సరఫరా, కార్పెంటరీ వర్క్స్, నిర్మాణ సామగ్రికి నాణ్యమైన సేవలను అందిం చాలనే లక్ష్యంతో డిపోను ఏర్పాటు చేసినట్లు యజమానులు తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయని, చిన్న వ్యాపారులకు ఇది ఉపయోగకరంగా మారుతుందని ఎంఎల్ఎ పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, వ్యాపారులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను వాడొద్దు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంపులో భాగంగా కొండ బిట్రగుంట గ్రామంలో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలతో కలిసి మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, గుడ్డ లేదా నారసంచులు వాడాలని సూచిం చారు. ప్లాస్టిక్‌ను వాడకం వల్ల కేన్సర్ బారిన పడే అవకాశ ముందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు వల్ల భూమి, నీరు, గాలి, కాలుష్యం అవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం తమవంతుగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా ఆపేసి ప్రత్యామ్నాయం చూసుకోవాలని కోరారు. ఏకో ఫ్రెండ్లీ బ్యాగ్స్ గ్రామ ప్రజలకు ఇంటింటికి పంచుతూ ప్లాస్టిక్ సంచి వద్దు.. గుడ్డసంచే ముద్దు.. అంటూ వారికి అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వ యకర్త ఎ.కిరణ్‌కుమార్, గ్రామస్తులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలోని గంగిరెడ్డి పాలెం లో రైతులకు అవగాహన కార్యక్రమం గురు వారం నిర్వహించారు. వింజమూరు ఏడిఏ శేషగిరిరావు రైతులతో మాట్లాడుతూ పంటలకు అధిక మొత్తంలో యూరియా, ఎరువులు వాడకూడదని శాస్త్రవేత్తలు అధి కారులు సూచనల మేరకు వాడుకోవా లన్నారు. మండల వ్యవసాయ అధికారి జహీర్ మాట్లాడుతూ వరి పంటకు యూ రియా ఎకరాకు మూడు బస్తాలు మొక్కజొన్నకు నాలుగు బస్తాలు మాత్రమే వేసుకోవాలని ఎక్కువ వాడితే తెగుళ్లు అధికమై నేరసారం దెబ్బతిని భవిష్యత్తులో దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ మాధవ, ఎఇఒ చిరంజీవి, విఎఎ ప్రభావతి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రజా వేదిక అని మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలోని కట్టుబడిపాలెం 1వ వార్డులో గురువారం ప్రశాంతమ్మ పరిపాలన ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు ఒకటవ వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వెల్లడించారు.గ్రామస్తులు అందజేసిన అర్జీలను పరిశీలించి వాటిని పరిష్కరించే దిశగా నాయకులు, అధికారులు చూడాలన్నారు. పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు మాట్లాడారు. .కార్యక్రమంలో వైస్ చైర్మన్ యరటపల్లి శివ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ కత్తి నాగరాజు, వార్డు అధ్యక్షురాలు గుంజి రమాదేవి, ప్రధాన కార్యదర్శి టి.ప్రసాద్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వింజం రామానాయుడు, ఇప్పగుంట సుధాకర్ రెడ్డి, షేక్ సుభాని, జనసేన, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాయిలాలు ప్రచారం అబద్ధం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

టిడిపి కార్పొరేటర్లకు కోట్ల రూపాయలను తాయిలాలు తాము ఇస్తున్నామని, పలు సామాజిక మాధ్యమాలలో వస్తున్న ప్రచారం అవాస్తవమని, నగర మేయర్ భర్త జయవర్ధన్ ఖండించారు. స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమపై చేసిన ఆరోపణలు, అవాస్తవాలని కార్పొరేటర్లకు తెలుసన్నారు. 2021 కార్పొరేషన్ ఎన్నికల్లో వైసిపి 54 స్థానాలకు గాను, 54 స్థానాలను కైవసం చేసుకుందని గుర్తు చేశారు.

హైకోర్టు న్యాయవాదికి ఘన సన్మానం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది ఎలమంజుల బాలాజీని, న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నగరంలోని ఓ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఆత్మీయ సమ్మేళన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షే మానికి తన వంతు కషి చేస్తానన్నారు. న్యాయవాదుల కుటుంబ సభ్యులందరికీ, వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదుల అసోసియేషన్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు అందరూ జరగనున్న ఎన్నికలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు రాజేంద్రప్రసాద్, ఉపేంద్ర, జల్లి పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి జాతీయ ఎడ్యుకేషనల్ ఎక్స్ పో

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు, జాతీయ ఎడ్యుకేషనల్ ఎక్స్ పో పేరుతో కార్యక్రమాన్ని ఈనెల 13,14 తేదీలలో నిర్వహిం చనున్నట్లు, నిర్వాహకులు కె.సోమశేఖర్ తెలి పారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక అనిల్ గార్డెన్స్‌లో ఈ ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. సమావేశంలో నిర్వాహకులు ఆర్.ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డాక్టర్ జయరామయ్య ఔదార్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :డాక్టర్ బుల్లిని జయరామయ్య ఔధార్యంతో ఓ ప్రభుత్వ పాఠశాలలో వంట గది సౌకర్యం ఏర్పడింది. వివరాల్లోకి వెళితే....మండలం సౌత్ ఆము లూరు మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో వంటగది వసతి లేకపోవడంతో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సిద్ధం చేసేందుకు ఎండిఎం ఇంప్లిమెంట్ ఏజెం ట్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ విష యాన్ని పాఠశాల పూర్వ విద్యార్థి, దాత డాక్టర్ బొల్లిని జ యరామయ్య మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమం లో గుర్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్ర త్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చెరుకూరు సరళ హాజరయ్యారు. మండల ఉపా ధ్యక్షులు చెరుకూరు శ్రీనివాస నాయుడు, నీటి సంఘాల అధ్యక్షులు గుడ్లూరు గోపాల్ నాయుడు మాట్లా డుతూ పాఠశాలలో వంటగది నిర్మాణానికి సొంత నిధులు మంజూరు చేసిన డాక్టర్ బొల్లిని జయ రామయ్య కు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వరప్రసాద్ దాతలను ప్రత్యేకంగా అభినందించారు.